# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 107 గుంటూరు, శనివారం 27 - 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## పాస్టర్స్ కు గౌరవ వేతనం విడుదలైన సందర్భంగా

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి కృతజ్ఞతలు-బిషప్ జయ ప్రకాష్



క్రైమ్ కౌంటర్ ప్రతినిది శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. విజయవాడ కేంద్ర కార్యాలయంలో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్: జయప్రకాష్ గంజికుంట మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నుండి గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న పాస్టర్ల గౌరవేతనములను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు. రెండువేల ఇరవై నాలుగు.డిసెంబర్ నెల నుండి రెండు వేల ఇరవై ఐదు.నవంబర్ నెల వరకు ( పన్నెండు. నెలలు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇరవై ఆరు జిల్లాల లోని.ఎనిమిదివేల నాలుగువందల ఇరవై ఎడు.మందికి యాబై కోట్ల ముప్పై లక్షల రూపాయలు ఒక్కొక్కరికి అరవై వేల రూపాయలు గౌరవ వేతనం గా రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల చేసినందుకు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎంతగానో కృతజ్ఞత కలిగి ఉన్నామని. ప్రభుత్వం నుండి విడుదల చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ మాన్యశ్రీ గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం పేదల సంక్షేమమే లక్ష్యముగా ఎనలేని కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందోత్సవములతో ఉన్నదనేది గౌరవ ముఖ్యమంత్రి పాలన ద్వారా ప్రజలకు అవగాహతమైనది భగవంతుడు ముఖ్యమంత్రివర్యులను. ఆయురారోగ్యములు కలగజేయాలని క్రిస్టియన్ మైనారిటీల కు ప్రభుత్వ నుండి మంచి సంక్షేమ ఫలాలు ఇలాగే కొనసాగించుటకు. దైవ శక్తి మీకు తోడుగా ఉండాలని ప్రార్థనలు నిర్వహించారు. రెండువేల ఇరవై ఆరు వ సంవత్సరం జనవరి నుండి క్రమం తప్పకుండా గౌరవ వేతనం.ను ప్రతి నెల చెల్లించే విధముగా చర్యలు తీసుకోవాలని. గౌరవ ముఖ్యమంత్రి గారిని. వినతి లేఖ ద్వారా కోరినారు. అలాగే ఏపీ స్టేట్ గౌరవ మంత్రి ఎండి.పరోక్ గారికి.అండ్ క్రైస్తవ పెద్దలు నాయకులు. గౌరవ. డాక్టర్ కొడాలి విజయ్ కి ( ప్రొఫెసర్) కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బిషప్ :జయ ప్రకాష్ గంజికుంట ఏపీ స్టేట్ ఆనర్బల్ చీఫ్ అడ్వైజర్. రెవ. పాధర్ ఇ న్నయ్య బెల్లంకొండ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్. బిషప్.సుందర రావు పాస్టర్ పులి నతనేయులు జనరల్ సెక్రెటరీ.రెవ. జి ప్రకాష్.రెవ. ఎ. యెహెూషువ. ట్రెజరర్ రెవ. కె. మోజేష్. ఏపీ స్టేట్ కమిటీ సభ్యులు. రెవ. ఎ. మాణిక్యరావు. రెవ. టీ. దేవ సహాయం. పాస్టర్.గాంధీ ప్రసాద్. పలువురు రాష్ట్ర క్రైస్తవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా బాధ్యతలు స్వీకరణ




బాపట్ల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ జిల్లా ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ నరేష్ కుమార్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారి నరేష్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంతఃకరణ శుద్ధితో పనిచేస్తానని అన్నారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయం సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.


## పోలేరమ్మకు పూజలు నిర్వహించిన కొమ్మలపాటి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం బుచ్చయపాలెం గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం



వార్షికోత్సవం కార్యక్రమం సందర్భంగా పాల్గొని పత్యేక పూజలు నిర్వహించిన కొమ్మాలపాటి శ్రీధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అడవి నుంచి గ్రామానికి చేరిన నెమలి

### జనా వాసాలలో నెమళ్ళ సందడి.??

పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 26 రిపోర్టర్ సి.రాము : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, మండలం గుత్తి అనంతపురం గ్రామం ఇళ్ల పరిసర ప్రాంతాలలో ప్రజల మధ్యలో ప్రతి రోజు సందడి చేస్తున్నాయి.అడవుల్లో స్వేచ్ఛగా విహరించే నెమళ్లు గ్రామాల బాట పట్టాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అటవీ ప్రాంతాల్లోని కుంటలు ఎండి పోవటంతో... అటవీ ప్రాంతాల్లోని జంతువులు, పక్షులు ఆహారం, తాగునీటి కోసం గ్రామాల వైపు అడుగులు వేస్తున్నాయి. స్థానికులు నెమళ్లకు పప్పులు, చెనక్కాయలు ఆహారంగా ఇస్తూ తమ మొబైల్ ఫోన్లలో ఫోటోలు తీస్తున్నారు.

## "ప్రకృతి వ్యవసాయం...భూమికి పునరుజ్జీవనం"





ఆరోగ్యమే మహాభాగ్యం
రసాయన ఎరువులను తగ్గిద్దాం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడదాం
ప్రభుత్వం రైతులకు అందించే ప్రోత్సాహకాలని ఉపయోగించుకొని
మనప్రకృతిగా పండించే పంటలతో వినుకొండను ఆదర్శంగా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు కోరిక అని అన్నారు ..
వినుకొండ- మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్

వినకొండ క్రైమ్ కౌంటర్ న్యూస్ :::: ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతమై అధిక దిగుబడులు సాధించటంతో పాటు భూమికి పునర్జీవం సాధ్యమౌతుందని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీ కృష్ణ యాదవ్ అన్నారు. వినుకొండ మండలం కోటప్ప నగర్‌లోని ప్రకృతి వ్యవసాయ రైతు, జిడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున్ రావు వరి క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన పంట కోత ప్రయోగంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన పంటకు ముందు 30 రకాల విత్తనాలు (పీఎండీఎస్) విత్తడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడిందని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి మాట్లాడుతూ 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన పంట కోత ప్రయోగంలో 12.68 కిలోల దిగుబడి నమోదైందని తెలిపారు. దీని ప్రకారం ఎకరానికి సుమారు 27 బస్తాల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. గత

2 లో

## మాజీ ఎమ్మెల్యే వీరపనేని యలమందరావు మనవరాలి ఓణీల వేడుకకు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు




వినకొండ క్రైమ్ కౌంటర్ న్యూస్::::: మాజీ ఎమ్మెల్యే వీరపనేని యలమందరావు మనవరాలి ఓణీల వేడుకకు ప్రభుత్వ లిచీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ లిమక్కెన మల్లికార్జున రావు నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రకృతి వ్యవసాయం...భూమికి పునరుజ్జీవనం"

సంవత్సరం చౌడు సమస్య కారణంగా 20 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చిందని, ఈ ఏడాది 30 రకాల విత్తనాల (పీఎండీఎస్) ఆచరణతో భూమి ఉత్పాదక శక్తి గణనీయంగా పెరిగిందని వివరించారు. వినుకొండ డివిజన్ వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఉత్పత్తి, ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు తమ కుటుంబ ఆరోగ్యం కోసం ఈ విధానాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏఈఓ హరీప్, వీఏఏ యశ్వంత్, ప్రకృతి వ్యవసాయ జిల్లా సిబ్బంది సైదయ్య, సౌజన్య, మండల సిబ్బంది శివలక్ష్మి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజా దర్బార్: వినతులు స్వీకరించనున్న ప్రభుత్వ చీఫ్ విప్ జివి





**వినుకొండ క్రైమ్ కౌంటర్ న్యూస్ :::::** వినుకొండ పట్టణం కొత్తపేట నందు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జివి ఆంజనేయులు రేపు శనివారం ఉదయం 09:30 నుండి 01:00 గంటల వరకు తమ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారు.ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ప్రభుత్వ చీఫ్ విప్ నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశం.నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.



పల్నాడు జిల్లా నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో డి.ఎస్.పి ఎం. హనుమంతరావు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పనితీరు, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతిపై అధికారులతో చర్చించారు. విధుల్లో మరింత సమర్థత, బాధ్యతతో పనిచేయాలని సిబ్బందికి సూచనలు చేశారు.

## చీరాల మున్సిపల్ కమిషనర్ గా డానియల్ జోసఫ్



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** చీరాల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్ బదిలీ కాగా, చీరాల మున్సిపల్ కమిషనర్ గా డేనియల్ జోసెఫ్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, పారదర్శకమైన పాలన అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో చీరాల పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ప్రజల కోసం సిపిఐ వందేళ్ల పోరాటం మునగోటి శ్రీనివాసరావు





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు**
ప్రజల కోసమే సీపీఐ వంద సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిందనడానికి ఈ 100 సంవత్సరాల ఉత్సవాలే నిదర్శనమని పెదకూరపాడు నియోజవర్గం సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావుహా
అన్నారు. (నేటితో) భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన క్రోసూరులో సిపిఐ
పార్టీ జెండాను కోసూరు నాలుగు రోడ్డు సెంటర్లో నియోజవర్గ సిపిఐ రైతు సంఘం నాయకులు కంచేటి పెద్దబ్బాయి ఆవిష్కరించారు.హా ఈ కార్యక్రమంలోహా ముఖ్యదిగా పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్హా పరిపాలనకు వ్యతిరేకంగా కోట్లాదిహా హామందిహా పోరాటాలు చేశారనిహా హా అన్నారు.భారత దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతహా కులమతాలలో రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు.1925, డిసెంబరులో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీకి ఘన చరిత్ర ఉందని దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమాలకు పెట్టింది పేరుగా సిపిఐ దక్కించుకుందని అన్నారు మండల సిపిఐ కార్యదర్శి పోతు గంటి నాగేశ్వరరావుహా మాట్లాడుతూహా .ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహిస్తోందని, నిరంతరం ప్రజల కోసం, వారి సమస్యల కోసం, పేద మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి, ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల కోసం ప్రజలతో ఉండి పని చేసే పార్టీహా భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. దేశంలోనే వందేళ్లు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, పేదల కోసం,భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీని సంఘం నాయకులు శ్రీనివాసరావు నరసింహారావు సుధాకర్ క్రోసూరు యాదగిరి మల్లేశ్వరి అఖిల భారత యువజన సమైక్య నాయకులు పోతుగంటి నాగరాజు వెంకటేశ్వరరావు దేవదాసు ఏడుకొండలు తదితరుల పాల్గొని సీపీఐ జిందాబాద్ భారత కమ్యూనిస్టు పార్టీ అంటూ ర్యాలీనిర్మించారు

# జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉంగరాల గణేష్

**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** కాకినాడ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉంగరాల గణేష్ (గణపతి) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుండి ఉత్తరువులు అధికారికంగా వెలువడ్డాయి. గణేష్ కి ఈ అవకాశం దకడంపై గోకవరం మండలానికి చోటు లభించిందని మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జగంపేట నియోజవర్గ ఐటీడీపీ ఛాంపియన్ గా గణేష్ సమర్థవంతంగా పనిచేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబానికి అత్యంత విధేయుడుగా ఉంటూ టిడిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా జ్యోతుల నవీన్ పాదయాత్రలో నవీన్ తో పాటు అడుగులో అడుగులు వేస్తూ వెన్నంటే ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపికి వ్యతిరేకంగా పార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. గణేష్ పార్టీకి అందించిన నిరంతర సేవలను, విధేయతను జగ్గంపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ గుర్తించి గణేష్ కి జిల్లాలో స్థానం కల్పించారు. గోకవరం మండలం తో పాటు జగ్గంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు గణేష్ నియామకపై హర్షం వ్యక్తం చేశారు.పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంగా ముందుకు సాగడానికి గణేష్ సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు . పార్లమెంటరీ స్థాయిలో పార్టీ నాయకులను సమన్వయ పరుస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు మరింత బలంగా తీసుకువెళ్లడానికి గణేష్ సేవలు ఉపయోగపడతాయని టిడిపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నాకు అవకాశం కల్పించడంపై



ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూకు ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయిలో నాకు అవకాశం దక్కడం గోకవరం మండలానికి దక్కిన గౌరవంగా భావిస్తానని గణేష్ తెలిపారు.

## కలెక్టర్ , ఎస్పీ ను కలిసిన ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



**బాపట్ల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కలెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పి ఉమామహేశ్వర్ లతో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, శాంతి భద్రతల పరిరక్షణపై వారు కొద్దిసేపు సుదీర్ఘంగా చర్చించారు. పలు నియోజకవర్గంలోని గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, కావలసిన నిధులపై ఎంపీ కృష్ణ ప్రసాద్ వారి దృష్టికి తీసుకువెళ్లారు.

## క్రిస్మస్ పండుగ సందర్బంగా గురువారం ఉదయం పల్నాడు జిల్లా సత్తెనపల్లి సీయోను లూథరన్ చర్చి లో ప్రత్యేక ఆరాధన.



ఆరాధనలో పాల్గొన్న లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్. న్యాయవాది వృత్తి తో పాటు రాజకీయ నాయకుడిగా విజయ్ కుమార్ మరింతగా రాణించాలని ఈ సందర్బంగా పాస్టర్లు పి.స్వరూప్ కుమార్, జి.దయానందంలు ప్రత్యేక ప్రార్థన చేశారు.

# గూడూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** గూడూరు, డిసెంబరు 26 గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని, లేని పక్షంలో జిల్లాగా ప్రకటించాలన్న ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జేఏసీ కన్వీనర్ దశరథరామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టవర్ క్లాక్ కేంద్రం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్ష 20వ రోజు శుక్రవారం కూడా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు, ముత్యాలపేట వ్యాపారస్థులు దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పూల చంద్రశేఖర్, డాక్టర్ రామకృష్ణ, సుబ్బరామరాజు, బ్రహ్మయ్య, వేమయ్య, గౌస్‌బాషా, ఫయాజ్, శ్రీనివాసులు తదిరులు పాల్గొన్నారు. చిట్టమూరు మండలం కొత్తగుంట సెంటర్లో జేఏసీ నాయకులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా సాధనే తమ లక్ష్యమంటూ నినదించారు. గంటపాటు కొత్తగుంట సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. జేఏసీ కన్వీనర్ జనార్ధన్, సెక్రటరీ మీజూరు మాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లి, పాల మల్లికార్జున్ రావు, మోహన్ సాయి. పనబాక హేమంత్ పాల్గొన్నారు.



# మద్యం మత్తులో ఏఎస్ఐ రవికుమార్ గొడవ: వి ఆర్ కు రవికుమార్



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల: చీరాల గ్రామీణ సీఐ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ పిల్లి రవికుమార్ చీరాల చర్చి సెంటర్లో క్రిస్మస్ ప్రార్ధనల సమయంలో మద్యం మత్తులో కారుతో పోలీసు జీబును ఢీ కొట్టి డ్రైవర్ తో వాగ్వాదానికి దిగారు. సమాచారం అందుకున్న చీరాల ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు సర్ది చెప్పబోగా, ఆయనతోపాటు ఇతర సిబ్బందిని తోసేసి హంగామా సృష్టించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఏఎస్ఐ ను తక్షణమే



విఆర్ కు పంపగా, పోలీస్ సిబ్బంది క్రమశిక్షణకు మారుపేరని ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని ఇలాంటి ఘటనలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి

## రాధా రంగా మిత్రమడలి



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల: బాపట్ల జిల్లా అధ్యక్షులు గోకుల్ కిరణ్ బాబు ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురు గల రాధా రంగా మండలి ఆఫీస్ నందు వంగవీటి మోహన రంగా వర్ధంతి ఘనంగా జరిగింది. రాధ రంగా మిత్రమండలి అధ్యక్షులు గోకుల్ కిరణ్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు బలహీన వర్గాలకు అలాగే ఎస్సీ వర్గాలకు కూడా ఎంతో సేవ చేశారు. వంగవీటి మోహన రంగా ని కాపు కుల నాయకుడే కాక అందరికీ నాయకుడు అని ఆయన ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది స్వార్ధపరులు ఆయన ను తుద ముట్టించారని తెలియజేశారు. కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగ వంగవీటి రంగా స్ఫూర్తి తోటి కాపుల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగా కి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చుండూరు వాసు, గొట్టిముక్కల నాగేశ్వరరావు, గూడూరు శివరాం ప్రసాద్,పోలకం చంద్రశేఖర్,తోట కోటేశ్వరి, ఎం వీరమ్మ,, ఉగ్గిరాల మార్కండేయులు,లాయర్ పుల్లయ్య,,చుండూరు రామకృష్ణ, పాపిశెట్టి అంజిబాబు, రిటైర్ ఎస్సైపుల్లయ్య నాయుడు తన్నీరు ప్రసాద్, తిరుమల శెట్టి హనుమయ్య, మనోజ్, తోట చక్రవర్తి,గోపి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





సత్తెనపల్లి నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన. మహనీయుడు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహనరంగా గారి వర్ధంతి సందర్భంగా వడ్డవల్లి పోలేరమ్మ తల్లి గుడి వద్ద గల రంగా గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి. పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. కేసు నమోదు



కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్
రావినూతల గ్రామంలోని పెట్రోల్ బంకు సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని ఆటో ఢీకొనటంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తంగిరాల వంశి మృతి చెందిన నేపథ్యంలో వీరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ బాబు తెలియజేశారు. బల్లికురవ మండలం కొత్త మల్లాయపాలెం గ్రామానికి చెందిన యువకుడు తంగిరాల వంశీ మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అతని కుటుంబ సభ్యులు వడియాల వీరబాబు స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అద్దంకి ఆసుపత్రి నుంచి వచ్చిన రిపోర్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ బాబు తెలియచేశారు.

# పూట్లగూడెంలో ప్రజల వద్దకు ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు – 100 గ్రామాలు " కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం పుట్లగూడెంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.
రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం పై అధికారులు దృష్టి పెట్టాలన్న ఎమ్మెల్యేలి తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించిన ఎమ్మెల్యే. సమయంపట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే
ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే
కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎర్రజెండాకు వందేళ్ళు

## వార్షికోత్సవం నిర్వహించిన సిపిఐ నాయకులు.??




పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 26 రిపోర్టర్ సి. రాము : సిపిఐ రాష్ట కార్య వర్గ సభ్యులు సి.జాఫర్ పెద్దవడుగూరు, మండల కేంద్రములో తాడిపత్రి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య,మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ సీనీయర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి,నారాయణ అద్వర్యములో వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సంధర్బంగా సిపిఐ రాష్ట కార్య వర్గసభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ, దేశంలో బ్రిటీష్ వలసవాద ప్రతిఘటన మొదలుకొని స్వాతంత్ర్యానంతరం జరిగిన అనేక సంస్కరణల వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పోషించిన పాత్ర అనిర్వచనీయమైంది. దేశంలో సమసమానత్వాన్ని సాధించడం కోసం, కార్మిక వర్గానికి దక్కాల్సిన న్యాయం, శ్రమకు దక్కాల్సిన గౌరవం కోసం అవిశ్రాంతంగా సీపీఐ సాగించిన రాజకీయ కృషి దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగనాయకులు, హుస్సేన్ పీరా, ఆది నారాయణ, ఓబిరెడ్డి, రంగస్వామి, సుధాకర్ గౌడ్, నాగేంద్ర,అల్లా బకాష్, రామయ్య,కిరణ్,శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రెడ్డి, నారాయణ స్వామి, మల్లికార్జున, ఆదిరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పలుచోట క్రిస్మస్ పండుగ వేడుకలు.



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామంలో క్రిస్మస్ పండుగ వేడుకలు క్రైస్తవ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండంలోని అన్ని గ్రామాల్లో పలు చర్చిలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మండలంలో పలు చర్చి నందు క్రిస్మస్ పండుగను సంఘ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్ధన చేసి పలువురు క్రైస్తవ భక్తులు క్రిస్మస్ సందేశం అందించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. సంఘ కాపరి కటికల ఏసుదానం,మరియమ్మ అమ్మ మాట్లాడుతూ మానవుల సంరక్షకుడై యేసు క్రీస్తు భూమ్మీద జన్మించిన దైవ కుమారుడు జీసస్ అన్నారు. జీసస్ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. శాంతి, ప్రేమ,కరుణ దైవ కుమారుడైన జీసస్ మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,డెలిగేట్,పిసిసి మెంబెర్స్,యూత్ వారు మహిళలు,సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు సత్తెనపల్లి పట్టణానికి చెందిన యెల్లినేడి శ్రీనివాస్ గారు గుంటూరు ప్రైవేట్ హాస్పిటల్ నందు గుండె శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారిని పరామర్శించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు

# ఎమ్మెల్యే ప్రవీణ్ కి కృతజ్ఞతలు తెలిపిన ముంతాజ్





పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ని మండల నాయకులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, గల్లా బాబురావు మరియు ముస్లిం నాయకులతో కలిసి కృతజ్ఞతలు తెలిపిన షేక్ ముంతాజ్

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా తన నియామకానికి సహకరించిన

# సచివాలయ సిబ్బందికి సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు – 100 గ్రామాలు" కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామ సచివాలయ సిబ్బంది తో సమావేశమైన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోడ్లు,డ్రైనేజీలను అభివృద్ధి చేయాలన్న ఎమ్మెల్యే.

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేలా పని చేయాలన్న ఎమ్మెల్యే.

రైతుల పట్ల గౌరవంగా ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. పంటల సాగు విషయంలో రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయంలో లాభాలు వచ్చేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి గారు, ఎండిఓ , డిప్యూటీ తహసిల్దార్ , మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన లంకెలపాలెంలో ఇసుక యార్డు



**గత ప్రభుత్వ హయాంలో ఆరుచోట్ల ఇసుక విక్రయ కేంద్రాలు**

**ప్రతి డిపోలో రేకుల షెడ్డు, తూనిక యంత్రం, సీసీ కెమెరాలు, కంప్యూటర్ ఏర్పాటు**

**ఏపీఎండీసీ నుంచి నిధులు వ్యయం**

**వినియోగించుకున్నది జేపీ వెంచర్స్**

**కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మారిన ఇసుక పాలసీ**

**ప్రైవేటు సంస్థల ద్వారా అమ్మకం**

**నిరుపయోగంగా మారిన పాత ఇసుక డిపోలు**

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనకాపల్లి–గతంలో వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన ఇసుక డిపోల్లో లక్షలాది రూపాయల విలువచేసే సామగ్రి నిరుపయోగంగా పడివున్నాయి. వీటిల్లో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఆయా సామగ్రికి రక్షణ లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే....


గత వైసీపీ ప్రభుత్వం ఇసుక అమ్మకాల బాధ్యతను జేపీ వెంచర్స్ అనే ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించిన విషయం తెలిసిందే. జిల్లాలో ఎక్కడా ఇసుక రీచ్‌లు లేకపోవడంతో పొరుగు జిల్లాల్లోని గోదావరి, నాగావళి, వంశధార నదుల్లో నుంచి ఇసుకను తీసుకువచ్చి విక్రయించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున ఇసుక డిపోలను ఏర్పాటు చేశారు. వీటి పర్యవేక్షణ బాధ్యతను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)కు అప్పగించారు. సిబ్బంది వుండడానికి రేకుల షెడ్లు, విద్యుత్ సదుపాయం కోసం సోలార్ ప్యానళ్లు, డిపో పర్యవేక్షణకు సీసీ కెమెరాలు, కంప్యూటరు ఏర్పాటు చేశారు. ఇసుక తూకం వేయడానికి కాటా (వే బ్రిడ్జి) నిర్మించారు. ఇందుకు అయిన వ్యయం మొత్తాన్ని ఏపీఎండీసీ భరించింది. ఒక్కో డిపోలకు ఆయా సామగ్రి ఏర్పాటుకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్టు తెలిసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జేపీ వెంచర్స్‌కు గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేసి నూతన ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఇసుక విక్రయాల్లో పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇసుక తవ్వకాలు, రవాణా, విక్రయ బాధ్యతలను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. అయితే వీరు గత వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన ఇసుల డిపోల్లో కాకుండా ఇతర ప్రదేశాల్లో డిపోలను ఏర్పాటు చేశారు. దీంతో అనకాపల్లి, నక్కపల్లి, నర్సీపట్నం, అచ్యుతాపురం, చోడవరం, లంకెలపాలెం ప్రాంతాల్లో వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన ఇసుక డిపోలు నిరుపయోగంగా మారాయి. వీటిల్లో విలువైన సామగ్రి గురించి ఏపీఎండీసీ అధికారులు పట్టించుకోవడంలేదు. అనకాపల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి డిపోల్లో సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన కంటైనర్ బాక్సులు మాయం అయ్యాయి. తూనిక యంత్రాలు తప్పుపడుతున్నాయి. కాగా ఇసుక డిపోల్లో పరికరాలు వృథాగా పడివుండడంపై గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావును వివరణ కోరగా.. వీటి గురించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందజేశామని, ఆదేశాలు వచ్చిన తరువాత తగు చర్యలు చేపడతామన్నారు.

# భారతీయ విజ్ఞాన వైభవాన్ని చాటిన సమ్మేళనం

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన 'భారతీయ విజ్ఞాన సమ్మేళనం' దేశ ప్రాచీన, ఆధునిక విజ్ఞాన వైభవాన్ని చాటింది. సంస్కృత వర్సిటీ ప్రాంగణంలోని మూడు వేర్వేరు వేదికల నుంచి భారత దేశ ప్రాచీన విజ్ఞానాన్ని, ఆధునిక శాస్త్ర సాంకేతికలతో సమ్మిళితం చేయాల్సిన అవసరాన్ని సదస్సు నొక్కి చొప్పింది. ప్రతి చర్చలోనూ అభివృద్ధి అంతిమ లక్ష్యం సమాజ హితంగా ఉండాలన్న సందేశం అంతర్లీనంగా ప్రతిఫలించింది. ఆ దిశగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన ప్రసంగం ప్రతినిధులకు స్ఫూర్తిని కలిగించింది. దార్శనికత కలిగిన పాలకుడిగా గుర్తింపు పొందిన సీఎం చంద్రబాబు ఉపన్యాసం సైతం ఆహూతులను ఆకట్టుకుంది. దేశవ్యాప్తంగా అత్యున్నత స్థాయి శాస్త్ర సాంకేతిక నిపుణులతో పాటు ప్రాచీన శాస్త్రాలకు సంబంధించిన అధ్యాపకులు సదస్సుకు తరలి వచ్చారు. మరోవైపు దేశంలోని ఐఐటీలు, ఐఐఎసఈఆర్‌లు మొదలుకుని జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల నుంచీ, పరిశోధనా సంస్థల నుంచీ పరిశోధక విద్యార్థులు, సాధారణ విద్యార్థులు హాజరయ్యారు. 1500 మంది తమదైన రంగాల్లో ప్రతిభావంతులైన ప్రతినిధుల రాకతో సంస్కృత వర్సిటీ ప్రాంగణం కొత్త శోభను సంతరించుకుంది. డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ సతీషరెడ్డి వంటి అత్యున్నత స్థాయి శాస్త్ర సాంకేతిక రంగ నిపుణులను కలుసుకునేందుకు, వారితో కలసి ఫొటోలు దిగేందుకు ప్రతినిధులు ఆసక్తి చూపారు.

## దొడ్లేరు గ్రామంలో పర్యటించిన కొమ్మాలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం కోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో పర్యటించారు తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మరియు పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన వెంట భారీగా ప్రజలు హాజరయ్యారు

## క్విక్ ఈ-కామర్స్‌లో విశాఖ వాసుల దూకుడు

**స్విగ్గీ–ఇన్‌స్టామార్ట్ వార్షిక నివేదికలో వెల్లడి**

**పాల ప్యాకెట్ నుంచి బంగారు ఆభరణాల వరకూ ఆర్డర్**

**రూ.5.84 లక్షల విలువైన బంగారు నాణెలు, ఐ ఫోన్లు కొనుగోలు చేసిన ఒకరు**

**గడిచిన ఏడాదితో పోలిస్తే 434 శాతం పెరిగిన బ్యాగులు, వ్యాలెట్ల ఆర్డర్లు**

**క్రీడలు, ఫిట్‌నెస్ పరికరాలను కొనుగోళ్లలో 374 శాతం మేర పెరుగుదల**

**ఆర్డర్స్‌లో అత్యధికం 'స్నాక్స్' కోసమే**

**ఆ తరువాత స్థానంలో నిత్యావసర సరుకులు**




పాల ప్యాకెట్ నుంచి బంగారు ఆభరణాల వరకూ, ఆకు కూరల నుంచి ఐఫోన్ వరకూ ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెడుతున్న నగర వాసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు ఏదైనా వస్తువు కావాలంటే కిరాణా దుకాణానికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితి దాదాపు తగ్గిపోతోంది. అంతా ఇంట్లో కూర్చునే తమకు కావాల్సిన వస్తువులను తెప్పించుకుంటున్నారు. ఇందుకు క్విక్ కామర్స్ ప్లాట్‌ఫావ్స్‌ను వినియోగించుకుంటున్నారు. ఈ తరహా ఆన్‌లైన్ ఆర్డర్స్‌లో విశాఖ వాసులు కూడా జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నారని దేశంలోని అగ్రగామి క్విక్ కామర్స్ ఫ్లాట్‌ఫామ్స్‌లో ఒకటైన 'స్విగ్గీ ఇన్‌స్టామార్ట్' స్పష్టం చేసింది. 2025 ఏడాదికి సంబంధించిన వార్షిక నివేదికను కొద్దిరోజుల కిందట 'ఇన్‌స్టామార్ట్' విడుదల చేసింది. అందులో విశాఖ వాసుల ఆర్డర్‌లను విశ్లేషించింది. గడిచిన ఏడాదితో పోలిస్తే వివిధ కేటగిరీలకు సంబంధించిన వస్తువులు, ఆహార ఉత్పత్తులు, ఖరీదైన ఐటమ్స్ అమ్మకాల ఆర్డర్స్ పదుల రెట్లు పెరిగినట్టు పేర్కొంది. భారీగా పెరిగిన అమ్మకాలు..ఈ ఏడాది కాలంలో విశాఖలో బ్యాగులు, వ్యాలెట్ల అమ్మకాలు 434 శాతం, క్రీడలు, ఫిట్‌నెస్‌కు సంబంధించిన పరికరాలు, సామగ్రి అమ్మకాలు 374 శాతం మేర పెరిగినట్టు ఇన్‌స్టామార్ట్ తెలిపింది. అలాగే నగలు, హెయిర్‌కు సంబంధించిన ఉపకరణాల అమ్మకాలు 249 శాతం, ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, టీవీలు, ఫ్రిజ్‌లు వంటి వస్తువులు అమ్మకాలు 161 శాతం, ఇంటి అలంకరణకు వినియోగించే కొన్ని రకాల బొమ్మలు విక్రయాలు 166 శాతం మేర పెరిగినట్టు వెల్లడించింది. టాప్‌లో స్నాక్స్ అమ్మకాలు..ఆర్డర్స్‌లో అత్యధికం స్నాక్స్‌కు సంబంధించినవే ఉన్నాయి. ఈ జాబితాలో చిప్స్, పాప్‌కార్న్, కూల్ డ్రింక్స్ టాప్‌లో ఉన్నాయి. ముఖ్యంగా క్రికెట్ మ్యాచ్‌లు, ఇతర ఫెస్టివల్స్ సందర్భాల్లో వీటి ఆర్డర్లు ఊహించని రీతిలో పెరుగుతున్నాయి. నిత్యావసర సరకులకు భారీగా..ఇకపోతే, ఉదయం నుంచి రాత్రి వరకూ ఇంట్లోకి అవసరమైన కూరగాయలు, ఉల్లిపాయలు, పాలు, పెరుగు ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, పంచదార, పప్పులు, ఉప్పు వంటివి కూడా నగరవాసులు ఆన్‌లైన్‌లోనే ఆర్డర్ పెడుతున్నారు. ఆర్డర్స్ జాబితాలో నిత్యావసర సరుకులు రెండో స్థానంలో ఉన్నాయి. రూ.5.84 లక్షలు ఆర్డర్ పెట్టిన ఒకే వ్యక్తి..ఈ ఏడాది కాలంలో నగరానికి చెందిన ఒకరు ఇన్‌స్టామార్ట్‌లో ఆర్డర్ చేసి సుమారు రూ.5.84 లక్షల విలువజేసే వస్తువులను తెప్పించుకున్నారు. బంగారు నాణెలు, ఐఫోన్ల కోసం ఆ మొత్తాన్ని వెచ్చించినట్టు వెల్లడించింది. మరొకరు 24 క్యారెట్ల బంగారు నాణెం కోసం లక్ష రూపాయలను వెచ్చించారు. విశాఖలో అత్యధిక విలువ కలిగిన సింగిల్ ఆర్డర్ ఇదే కావడం గమనార్హం. ఈ ఏడాది కాలంలో ఐ ఫోన్ 16, ఐ ఫోన్ 16 ప్రో ఫోన్లు కొనుగోళ్లకు భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఆర్డర్ పెట్టిన నిమిషాల్లోనే వస్తువులు డెలివరీ అవుతుండడంతో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్స్ వైపు నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com